


తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




సంపుటి :04 సంచిక : 362 ఆంధ్ర ప్రదేశ్ సంపాదకులు బి .అనిల్ కుమార్ గురువారం జులై 31 2025

## సింగపూర్ పర్యటనలో

# సీఎం చంద్రబాబు, మంత్రుల బృందం బిజీబిజీ



**- సింగపూర్ పర్యటనలో నాలుగో రోజు సీఎం చంద్రబాబు వరుస భేటీలు - నాలుగో రోజు పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు వరుస సమావేశాలు**

**-కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్, మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్, సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పోరేషన్ -టెమసెక్ హెూల్డింగ్స్ వంటి సంస్థల ప్రతినిధులతో ముఖ్యమంత్రి వేర్వేరుగా సమావేశం**

సీఎం చంద్రబాబు, మంత్రుల బృందం సింగపూర్ పర్యటనలో బిజీబిజీగా ఉంది. ఇవాళ నాలుగో రోజు పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు వరుస భేటీలు నిర్వహిస్తున్నారు. కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా), మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్, సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పోరేషన్, టెమసెక్ హెూల్డింగ్స్ వంటి సంస్థల ప్రతినిధులతో ముఖ్యమంత్రి వేర్వేరుగా సమావేశమయ్యారు. రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు, ఇండస్ట్రీయల్ పార్కులు, డేటా సెంటర్లు, గ్రీన్ బిల్డింగ్స్, డిజటల్ టౌన్ షిప్స్ వంటి అంశాలపై కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా) ప్రతినిధులు సంజీవ్ దాస్ గుప్తా, గౌరిశంకర్ నాగభూషణంలతో సీఎం చంద్రబాబు చర్చలు జరిపారు. అమరావతి, విశాఖ, తిరుపతి వంటి నగరాల్లో ఐటీ పార్కుల ఏర్పాటుకు, ప్లగ్ అండ్ ప్లే సదుపాయాలతో కూడిన వర్క్ స్టేషన్ల ఏర్పాటుకు అవకాశం ఉందని సమావేశంలో చంద్రబాబు వివరించారు. తమ సంస్థ నుంచి పెట్టుబడులు పెట్టేందుకు ఏపీని ప్రాధాన్యత కలిగిన రాష్ట్రంగా పరిగణిస్తామని కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా) ప్రతినిధులు చెప్పారు. వైల్డ్ లైఫ్ పార్కులు, ఎకో టూరిజం, బయో డైవర్సిటీ కాంప్లెక్సులు, వైల్డ్ లైఫ్ ఎక్స్ పీరియెన్స్ జోన్ల ఏర్పాటు వంటి అంశాలపై మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్ ప్రతినిధి మైక్ బార్క్ లేతో చంద్రబాబు చర్చించారు. రాష్ట్రంలో ఆయా రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు బార్క్ లే సముఖుత వ్యక్తం చేశారు. పరిశ్రమలు, మౌలిక వసతులు, గ్రీన్ ఎనర్జీ, నగరాభివృద్ధి వంటి రంగాల్లో పెట్టుబడులపై జపాన్ కు చెందిన సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పొరేషన్-ఎస్ఎంబీసీ మేనేజింగ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాజీవ్ కన్నన్ తో ముఖ్యమంత్రి చర్చలు జరిపారు. వివిధ ప్రాజెక్టుల్లో అవసరమైన ఆర్థిక భాగస్వామ్యంపై ఎస్ఎంబీసీ ప్రతినిధితో చంద్రబాబు మాట్లాడారు. ఇందులో భాగంగా ఫైనాన్స్, ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్ లెండింగ్, క్లీన్ ఎనర్జీ ఫైనాన్సింగ్ వంటి రంగాలపై తాము ఆసక్తితో ఉన్నామని చంద్రబాబుకు ఎస్ఎంబీసీ ప్రతినిధి రాజీవ్ కన్నన్ వివరించారు. అలాగే గ్రీన్ ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్, వైద్యారోగ్యం, టెక్నాలజీ, సుస్థిర మౌలిక వసతుల కల్పన వంటి అంశాలపై టెమసెక్ హెల్డింగ్స్ ప్రతినిధి దినేశ్ ఖన్నాతో సీఎం చర్చించారు. దాంతో వివిధ రంగాల్లో పెట్టుబడుల విస్తరణకు తమ కంపెనీ సిద్ధంగా ఉందని దినేశ్ ఖన్నా తెలిపారు. ఏపీలో వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టే అంశంపై ఎంఓయూలు కుదుర్చుకునే అంశాన్ని పరిశీలిస్తామని దినేశ్ ఖన్నా హామీ ఇచ్చారు

---

# ఏపీలో జీసీసీ ఏర్పాటు చేయండి:

**- ఏబీమ్ కన్సల్టింగ్ సంస్థను కోరిన మంత్రి నారా లోకేశ్**

**-సింగపూర్ లో పర్యటిస్తున్న చంద్రబాబు, నారా లోకేశ్, ఇతర మంత్రులు**

**-ఏబీమ్ కన్సల్టింగ్ మేనేజింగ్ డైరెక్టర్ యానో టోమోకాజుతో మంత్రి లోకేశ్ భేటీ**

**-విశాఖను ప్రాంతీయ కేంద్రంగా ఎంపిక చేసుకోవాలని సూచన**




ఆంధ్రప్రదేశ్‌లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జీసీసీ) ఏర్పాటు చేయాలని ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఏబీమ్ కన్సల్టింగ్ సంస్థను కోరారు. సింగపూర్‌లో ఏబీమ్ కన్సల్టింగ్ మేనేజింగ్ డైరెక్టర్ యానో టోమోకాజుతో మంత్రి లోకేశ్ బుధవారం నాడు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, విశాఖపట్నం ఐటీతో పాటు డేటా సిటీగా అభివృద్ధి చెందుతోందని, జీసీసీ సెంటర్ల ఏర్పాటుకు అనేక అంతర్జాతీయ సంస్థలు ఆసక్తి చూపుతున్నాయని తెలిపారు. ఇటీవలే ఏఎన్ఎస్ఆర్ సంస్థ విశాఖలో జీసీసీ ఏర్పాటుకు ఎంఓయూ కుదుర్చుకుందని గుర్తుచేశారు. జీసీసీలకు అనుకూలమైన పర్యావరణ వ్యవస్థ విశాఖలో ఉందని, ఏబీమ్ కన్సల్టింగ్ అక్కడ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ఏర్పాటు చేయాలని లోకేశ్ విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో నైపుణ్యం కలిగిన శ్రామికశక్తి, వ్యయ ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకొని ఏబీమ్ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సేవలకు విశాఖను ప్రాంతీయ కేంద్రంగా ఎంపిక చేసుకోవాలని సూచించారు. మంత్రి లోకేశ్ ప్రతిపాదనలకు ఏబీమ్ కన్సల్టింగ్ మేనేజింగ్ డైరెక్టర్ యానో టోమోకాజు సానుకూలంగా స్పందించారు. తమ సంస్థ స్ట్రాటజీ, మేనేజ్‌మెంట్ ఐటీ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, ఏఐ, క్లౌడ్, సెక్యూరిటీ, అవుట్‌సోర్సింగ్ సేవలను అందిస్తుందని తెలిపారు. సింగపూర్, థాయ్‌లాండ్, ఇండోనేషియా, మలేషియా, వియత్నాంలో తమ సంస్థకు సుమారు 1,200 మంది నిపుణులైన కన్సల్టెంట్‌లు ఉన్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం భారత్‌లో డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, శాప్ ఆధారిత సేవలను అందించడంపై దృష్టి సారిస్తున్నామని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని టోమోకాజు హామీ ఇచ్చారు

---

## ఉరకలెత్తుతున్న

# కృష్ణమ్మ..

**శ్రీశైలం ప్రాజెక్టు నుంచి 3 లక్షల క్యూసెక్కుల వరద నీరు దిగువకు**



కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కృష్ణా నది పరవళ్లు తొక్కుతూ ప్రవహిస్తోంది. సుంకేశుల, జూరాల నుంచి శ్రీశైలం జలాశయానికి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. ఈ ప్రాజెక్టుల నుంచి శ్రీశైలం జలాశయానికి 2,89,670 క్యూసెక్కుల వరద నీరు చేరుతోంది. ప్రస్తుతం శ్రీశైలం జలాశయం నుంచి 3,02,478 క్యూసెక్కుల నీరు విడుదల అవుతోంది. 8 స్పిల్ వే గేట్ల ద్వారా 2,16,520 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా 20 వేల క్యూసెక్కులు, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 30,643 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం జలాశయం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుతం 882.80 అడుగులకు నీటిమట్టం చేరింది. ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 203.42 టీఎంసీలుగా నీటి నిల్వ నమోదైంది.

---

# బెట్టింగ్ యాప్‌ల ప్రచారానికి నాకు డబ్బులు అందలేదు

## - ప్రకాశ్ రాజ్

**-బెట్టింగ్ యాప్‌ల ప్రచారం కేసులో ఈడీ ఎదుట హాజరైన ప్రకాశ్ రాజ్**
**-దాదాపు ఐదు గంటల పాటు విచారించిన ఈడీ**
**-బెట్టింగ్ యాప్‌లతో డబ్బులు సంపాదించాలని ఎవరూ భావించవద్దన్న ప్రకాశ్ రాజ్**
**-ఇక నుంచి తాను బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేయబోనని స్పష్టీకరణ**



బెట్టింగ్ యాప్‌ల ప్రచారం వ్యవహారంలో తనకు నిర్వాహకుల నుంచి ఎటువంటి డబ్బులు అందలేదని సినీ నటుడు ప్రకాశ్ రాజ్ తెలిపారు. బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేసిన కేసులో ఆయన ఈరోజు ఈడీ ఎదుట హాజరయ్యారు. ఈడీ అధికారులు ఆయనను దాదాపు ఐదు గంటల పాటు విచారించారు. విచారణ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, బెట్టింగ్ యాప్‌లతో డబ్బులు సంపాదించవచ్చని ఎవరూ భావించవద్దని సూచించారు. ఇక నుంచి అలాంటి వాటికి తాను ప్రచారం చేయనని స్పష్టం చేశారు. ఈడీ అధికారులు తాను చెప్పిన విషయాలను నమోదు చేసుకున్నారని చెప్పారు. తనను మరోసారి విచారణకు రావాలని ఇప్పుడైతే చెప్పలేదని అన్నారు.

---



## సింధూ జలాల ఒప్పందం అమలు నిలిపివేత

# కొనసాగుతోంది

**నీరు, రక్తం కలిసి ప్రవహించవని పునరుద్ఘాటన**

**నెహ్రూ హయాంలో జరిగిన తప్పిదాలను మార్చవచ్చని మోదీ నిరూపించారని వ్యాఖ్య**

పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో సింధూ జలాల ఒప్పందం అమలు నిలిపివేత కొనసాగుతోందని విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్ స్పష్టం చేశారు. నీరు, రక్తం కలిసి ప్రవహించలేవని ఆయన పునరుద్ఘాటించారు. బుధవారం నాడు రాజ్యసభలో ఆయన మాట్లాడుతూ, పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని విడనాడే వరకు ఈ నిలిపివేత కొనసాగుతుందని తేల్చి చెప్పారు. సింధూ జలాల ఒప్పందం కుదుర్చుకున్న సమయంలో అధికారంలో ఉన్న పాలకులు భారత రైతుల ప్రయోజనాల కంటే పాకిస్థాన్ ప్రయోజనాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని ఆయన విమర్శించారు. నెహ్రూ హయాంలోని తప్పిదాలను సరిదిద్దలేమని గతంలో 60 ఏళ్లు పాలించిన వారు చెబుతూ వచ్చారని, అయితే మోదీ ప్రభుత్వం వాటిని మార్చవచ్చని నిరూపించిందని అన్నారు. ఆర్టికల్ 370 రద్దు, సింధూ జలాల ఒప్పందంపై తీసుకున్న చర్యలు ఇందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. సింధూ జలాల ఒప్పందానికి అవసరమైన మార్పులు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పహల్గామ్ ఉగ్రదాడికి పాల్పడిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్‌ను ఐక్యరాజ్యసమితి తొలిసారి తన నివేదికలో ప్రస్తావించిందని ఆయన గుర్తు చేశారు.

# ఇనామ్ రికార్డులను పరిశీలించిన ఇంచార్జ్ కలెక్టర్

అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (పెంటపాడు): తాడేపల్లిగూడెం నియోజకవర్గం పెంటపాడు మండల రెవెన్యూ కార్యాలయాన్ని జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రికార్డు రూమ్ లో ఉన్న పెంటపాడు మండలం ఉమామహేశ్వరం గ్రామానికి సంబంధించిన ఇనామ్ రికార్డులను పరిశీలించి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. మండలంలో రెవిన్యూ గ్రామమైన దర్శిపర్రు శ్రీదేవి పుంతకు చెందిన భూ స్వభావ మార్పునకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం ముదునూరుపాడులో నెంబర్.14 ప్రభుత్వ చౌక దుకాణమును ఆకస్మికంగా తనిఖీ చేసి స్టాకును పరిశీలించారు .ప్రతి నెల పేదవారికి అందవలసిన నిత్యవసర సరుకులు సకాలంలో అందజేయాలని రేషన్ షాపు డీలర్ ను ఆదేశించారు. వృద్ధులకు వికలాంగులకు ఇంటి వద్దకే వెళ్లి నిత్యవసర సరుకులు అందజేయాలని సూచించారు. ఆర్డీవో ఖతీబ్ కౌసర్ భానో, తాహసిల్దార్ రాజరాజేశ్వరి, మండల సర్వేయర్ దీప్తి



లాస్య, వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

**పి 4 నీట్ అసెస్మెంట్ సర్వే పరిశీలన**

తాడేపల్లిగూడెం పురపాలక సంఘం 16వ వార్డులో ఇంచార్జి జిల్లా కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పి4 నీడ్ అసెస్మెంట్ సర్వేను బుధవారం పరిశీలించారు. వార్డులో పి4 అవగాహన సభ ఏర్పాటు చేశారా, లేదా అని అడిగి తెలుసుకున్నారు. పి4 యాప్ ద్వారా అర్హత గల బంగారు కుటుంబాల వివరాలు పరిశీలించారు. అందుబాటులో ఉన్న రెండు బంగారు కుటుంబాల సభ్యులను కలిసి వారి ఆర్థిక పరిస్థితి, పిల్లల చదువులు, ఆరోగ్య పరిస్థితులు, వారు కోరుకుంటున్న అవసరాలను అడిగి తెలుసుకున్నారు.





ఈ సందర్భంగా స్థానిక సమస్యలను ఇంచార్జి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆర్డీవోను ఆదేశించారు. ఆర్డిఓ ఖతిబ్ కౌసర్ భానో, వార్డు పరిపాలన కార్యదర్శి సీ.హెచ్ మోహన్ కృష్ణ పాల్గొన్నారు

# జర్నలిస్టులు ప్రజాహితమే లక్ష్యంగా పనిచేయాలి

## - మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాదు





అక్షర విజేత విజయవాడ రూరల్ ప్రతినిధి విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి, జూలై 30: జర్నలిస్టులు ఎల్లప్పుడూ ప్రజా హితమే లక్ష్యంగా పనిచేయాలని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు సూచించారు.గొల్లపూడి ఎమ్మెల్యే కార్యాలయంలో ఇబ్రహీంపట్నం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే కృష్ణప్రసాదు ని బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణ ప్రసాదు మాట్లాడుతూ ..సీనియర్ పాత్రికేయులకు ఇబ్రహీంపట్నం ప్రెస్ క్లబ్ లో పెద్దపీట వేయడం శుభపరిణామమన్నారు.జర్నలిస్టులకు తాను ఎప్పుడూ అండగా ఉంటానన్నారు. నూతన కార్యవర్గ సభ్యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు ని కార్యవర్గ సభ్యులు దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఎం.నాగేశ్వరరావు , నూతన అధ్యక్షుడు పి.గిరి కుమార్, కార్యదర్శి బి.డేవిడ్ రాజు, కోశాధికారి పి.రాంబాబు, ఉపాధ్యక్షుడు ఎన్.సురేష్ లను ఎమ్మెల్యే సత్కరించారు.కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు హఫీజ్ ఖాద్రీ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎస్.కె.బాషా, కార్యవర్గ సభ్యులు ఎస్.నాగరాజు, సిహెచ్.మురళి, ఆర్.క్రాంతి కుమార్ , యు.ఆదాం, తదితరులు పాల్గొన్నారు.

# పత్తిపాటి పుల్లారావు ఆదేశాలతో 29వ వార్డులో ఖాళీ స్థలాల శుభ్రత

అక్షర విజేత చిలకలూరిపేట

చిలకలూరిపేట నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, మాజీ మంత్రి, ప్రస్తుత శాసనసభ్యులు పత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు 29వ వార్డులో ముమ్మరంగా ఖాళీ స్థలాల శుభ్రత కార్యక్రమం కొనసాగుతోంది. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా వార్డులోని పలు ఖాళీ స్థలాల్లో పిచ్చి చెట్లు ఏపుగా పెరిగిపోయి, ఇళ్లలోకి పాములు వస్తున్నాయని స్థానిక ప్రజలు ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు దృష్టికి తీసుకెళ్లారు.

ప్రజల సమస్యలను తక్షణమే పరిగణనలోకి తీసుకున్న ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు, ఆయా ఖాళీ స్థలాలను వెంటనే శుభ్రం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆదేశాల మేరకు రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి బేరింగ్ మౌలాలి స్వయంగా పర్యవేక్షిస్తూ, ఖాళీ స్థలాల్లో పెరిగిన పిచ్చి చెట్లను తొలగించి, పరిసరాలను శుభ్రం చేయిస్తున్నారు.



"వర్షాల వల్ల ఖాళీ స్థలాల్లో చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు పెరిగిపోయి పాముల బెడద పెరిగిందని స్థానికులు మా దృష్టికి తీసుకొచ్చారు. ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు వెంటనే స్పందించి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఈ స్థలాలను శుభ్రం చేయాలని ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు ఈరోజు 29వ వార్డులో శుభ్రత కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నాం" అని బేరింగ్ మౌలాలి తెలిపారు. ఈ చర్య పట్ల 29వ వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావుకు, బేరింగ్ మౌలాలికి తమ కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఈ శుభ్రతా కార్యక్రమం ద్వారా పాముల బెడద తగ్గి, పరిసరాలు పరిశుభ్రంగా మారతాయన్నారు.

# చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యం.



అక్షరవిజేత ,రామకుప్పం:

మండల పరిధిలోని పెద్ద చెరువు నుండి కనుమనాయన పల్లి చెరువుకు అనుసంధానంగా ఉన్న సప్లై ఛానల్ పనులను పూజా కార్యక్రమం నిర్వహించి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో కుప్పం నియోజకవర్గం లోనికి హంద్రీనీవా కాలువ ద్వారా ప్రవేశించనున్న కృష్ణ నీటిని అన్ని చెరువులకు నింపి రైతులను రైతు పంటలను సస్యశ్యామలం చేయాలన్న ముఖ్యమంత్రి దృఢ సంకల్పానికి ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం హర్షనీయమని పేర్కొన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులను ఆదుకునేందుకు అనేక సంక్షేమ కార్యక్రమాలను తీసుకొచ్చి వాటిని విజయవంతంగా అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికే దక్కుతోందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఆనందరెడ్డి, మాజీ అధ్యక్షుడు ఆంజనేయరెడ్డి, మాజీ సర్పంచ్లు సీతాపతి,రామకృష్ణప్ప,పద్మనాభరెడ్డి,క్లస్టర్ ఇంచార్జ్ రవి రెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ ముఖ్య నేత సలాం సబ్, గంటల రెడ్డి, రామలింగారెడ్డి, కోదండ రెడ్డి,మాజీ ఎంపీటీసీ అలివేలు శ్రీనివాస్, టీవీ రవి, తెలుగు యువత ముఖ్య నేత అవినాష్ రెడ్డి, కేశవరెడ్డి, వాణిజ్య విభాగం అధ్యక్షుడు దయ, బిఎస్ మోహన్, పద్మమ్మ ,ముఖ్య నేతలు మంజునాథ్ ,, ఆదిల్ భాష, చాంద్ బాషా ,చలం, హరికృష్ణ ,తదితరులు పాల్గొన్నారు

# జీలుగుమిల్లి పోలీస్ స్టేషన్ నూతనంగా బాధ్యతలు తీసుకున్న ఎస్ఐ క్రాంతి కుమార్



అక్షర విజేత జీలుగుమిల్లి.

జీలుగుమిల్లి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ గా వాసం క్రాంతి కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు స్టేషన్ సిబ్బంది ఆయనకు పుష్పగుచ్చాలు ఇచ్చి ఆయనను ఆహ్వానించారు ఎస్ ఐ క్రాంతికుమార్ మాట్లాడుతూ తన స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు చట్టపరమైన చర్యలు తీసుకుంటమని హెచ్చరించారు. కోడిపందాలు, పేకాట వంటి జూద క్రీడలను జరగకుండా ప్రత్యేక నిఘా పెడతామన్నారు

# నిజాయితీ చాటుకున్న శ్రీధర్ స్వామి దంపతులు



అక్షర విజేత మంత్రాలయం

మంత్రాలయం మండల కేంద్రంలో ఉన్న ఈనాడు విలేఖరి శ్రీధర్ స్వామి,సుధామణి దంపతులు నిజాయితీ చాటుకున్నారు. శ్రీ పరిమళ విద్యానికేతన్ లో వీరి దంపతుల కుమార్తె అయిన జే.హరిప్రియ మూడవ తరగతి చదువుతున్నది.అదే పాఠశాలలో చదువుతున్న నందవరం మండలం కైరవడికి చెందిన సుజాత కుమారుడు గణేష్ అనే విద్యార్థికి చెందిన తల్లికి వందనం డబ్బులు13వేల రూపాయలు సుధామణి బ్యాంకు ఖాతాలో జమాయ్యాయి.సుధామణి, శ్రీధర్ స్వామి దంపతులకు ఇద్దరు పిల్లలకు చెందిన 26 వేల రూపాయలే కాకుండా మరొక 13 వేల రూపాయలు అదనంగా తమ ఖాతాలో జమ కావడంతో పాఠశాలకు వెళ్లి విచారించారు .గణేష్ కి చెందిన రూ 13వేల రూపాయలు సుధామణి ఖాతాలో జమకావడంతో, గణేష్ కు సంబంధించిన 13 వేల రూపాయలను హరిప్రియ తల్లి అయిన సుధా మణి 13 వేల రూపాయలను గణేష్ తల్లి అయిన సుజాతకు బుధవారం పాఠశాలలో ఎస్ఐ శివాంజల్ చేతుల మీదుగా గణేష్ తల్లి సుజాతకు అందజేశారు.తమకు చెందిన డబ్బులు 13 వేల రూపాయలను నిజాయితీగా అందజేసిన సుధామణి దంపతులను సుజాత మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సంజీవ దేశాయ్,తదితరులు ఉన్నారు.

# మహానంది కుటుంబానికి అండగా ఉంటాం

## - వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ వై ప్రదీప్ రెడ్డి

## -తక్షణ ఆర్థిక సహాయం క్రింద 20వేలు అందజేత





అక్షర విజేత మంత్రాలయం

మంత్రాలయం మండలం చిలకలడోణ గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ కార్యకర్త బోయ మహానంది (46) మంగళవారం రాత్రి హలహార్వి దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డి,మార్గమధ్యంలో మరణించారు.ఈ విషయం తెలుసుకున్న వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు వై. ప్రదీప్ రెడ్డి.మహానంది మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, బాధిత కుటుంబానికి రాంపురం రెడ్డి సోదరులు కుటుంబం అండగా ఉంటుందని మనోధైర్యాన్ని నింపారు.అనంతరం వై.ప్రదీప్ రెడ్డి తక్షణ ఆర్థిక సహాయం క్రింద 20వేల రూపాయలను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

# డి.పోలవరం మరియు సుభద్రయ్యపేట గ్రామలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం....

## -వ్యవసాయ శాఖ ఏవో.



అక్షర విజేత కోటనందూరు.

కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తుని మండలం తుని మండలం డి.పోలవరం మరియు సుభద్రయ్యపేట గ్రామ లనందు వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో సర్పంచ్ అధ్యక్షతన రెండు గ్రామాలకు చెందిన రైతులతో పొలం పిలుస్తుంది కార్యక్రమం ని బుధవారం నిర్వహించడం జరిగింది, కార్యక్రమంలో ముఖ్యంగా, పంట వేసిన ప్రతి రైతు( సొంత రైతు కౌలు రైతు ) పంట నమోదు తప్పనిసరిగాచేయించుకోవాలని, ప్రభుత్వం రైతులకు అందజేసే ప్రతి పథకం పంట నమోదు మీదే ఆధారపడి ఉంటుందని, పంటల భీమా,పంట రుణాలు, అన్నదాత సుఖీభవ, ధాన్యం కొనుగోలు, ఎరువులు విత్తనాలు పురుగుమందులు, అన్నీ కూడా పంట నమోదు చేసిన రైతుకు మాత్రమే వర్తిస్తాయని వ్యవసాయ అధికారులు తెలియజేశారు, అలాగే కవులు చేస్తున్న ప్రతి రైతు కూడా పంట నమోదు పత్రం ( కౌలు కార్డులు) తప్పనిసరి అని తెలియజేసియున్నారు, వరి నారుమడి యాజమాన్యం, వరి ప్రధానాపలంలో నాట్లు వేసే సమయంలో, సూటి ఎరువులు వాడుకుని, 10-15 కేజీ ల పటాస్ ఎరువును పంటదమ్ములో వాడుకోవడం వలన, రేపు గరుకు భారీ బెలుసుతనం పురుగులు పురుగులు ఆశించకుండా ఉంటాయని తెలియజేశారు, ఆఖరి దమ్ములో ఎకరానికి, మూడు బస్తాలు సూపరు లేదా ఒక బస్తా డి ఏ పి ,, మరియు 35 కేజీల యూరియాను వేసుకోవాలని వ్యవసాయ అధికారులు తెలియజేశారు, అలాగే ప్రభుత్వం వంద శాతం రాతిపై వరి గట్లపై కందులను వేసుకోవడానికి, సర్పంచ్ ఆధ్వర్యంలో రైతులకు ఉచితంగా పంపిణీ చేసి గట్లపై నటించడం జరిగి ఉన్నది. ఎల్లపు కాశీ నాయుడు పొలమరి గణేష్, అలమండ వెంకటరమణ, వ్యవసాయ విస్తరణ అధికారి కేవీ శివకుమారి, గ్రామ వ్యవసాయ అసిస్టెంట్ నల్లమిల్లి నాయుడు మరియు ఉద్యానవన శాఖ అసిస్టెంట్ శ్యామల, మరియు రైతులు పాల్గొన్నారు



# జవహర్ నవోదయ విద్యాలయ 6వ తరగతి ఎంపిక పరీక్ష 2024 ఆన్లైన్ దరఖాస్తులకు ఆగస్టు 13 వరకు పొడిగించడం జరిగింది

## -బనవాసి నవోదయ విద్యాలయం ప్రిన్సిపల్ ఈ పద్మావతి

అక్షర విజేత ఎమ్మిగనూరు

నవోదయ విద్యాలయ సమితి వారు 2026-27 విద్యా సంవత్సరానికై జవహర్ నవోదయ విద్యాలయ బనవాసి,ఉమ్మడి కర్నూల్ జిల్లా(కర్నూల్ మరియు నంద్యాల) లో 6వ తరగతి ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవటానికి . చివరి తేదీ 29-జులై -2025 నుండి 13 -ఆగస్టు -2025 వరకు పొడిగించడం జరిగినది . అభ్యర్థులు చివరి నిమిషం వరకు వేచి ఉండకుండా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలయును. ముఖ్య గమనిక: అభ్యర్థులు అప్లికేషన్స్ ను పూర్తి చేసేటప్పుడు, పోర్టల్‌లో కుల ధృవీకరణ పత్రాన్ని అప్‌లోడ్ చేయడం ఇప్పుడు తప్పనిసరి కాదని జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ ఈ.పద్మావతి ఒక ప్రకటనలో తెలియజేశారు.

కావున త్వరగా అర్హులైన అభ్యర్థులందరూ ఈ వెబ్ సైట్ ద్వారా : https://cbseitms.rcil.gov.in/nvs అప్లై చేసుకోవాలని ప్రత్యేక అంశాలు:

1.దరఖాస్తు విధానం: ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

2. అభ్యర్థులు 3వ, 4వ తరగతి ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో ఉత్తీర్ణత పొంది ఉండాలి.

3. 5వ తరగతి ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో చదువుతూ ఉండాలి.

4. అభ్యర్థులు ఉమ్మడి కర్నూల్ జిల్లా(కర్నూల్ మరియు నంద్యాల) ప్రాంతం వారు మాత్రమే అప్లై చేసుకోవలయును.

5. అభ్యర్థులు 01.05. 2014 నుండి 31. 07. 2016 మధ్య జన్మించిన వారై ఉండాలి.

6. దరఖాస్తుకు చివరి తేదీ: 13-08-2025

7. ఎంపిక పరీక్ష తేదీ : 13-12-2025 (శనివారం)

పూర్తి వివరాలకు ఈ క్రింది వెబ్‌సైట్‌ను సంప్రదించవలెయును



website:https://cbseitms.rcil.gov.in/nvs

# విద్యుత్ చార్జీల నిలువ దోపిడి ఆపాలి

## వామపక్ష ప్రజా సంఘు నాయకుల ధర్నా.

జీలుగుమిల్లి

గత ప్రభుత్వం 9సార్లు కరెంటు చార్జీలను పెంచి 32 వేల కోట్ల భారం వేసింది ఇక బాధలు ఉండదని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి చార్జీలు పెంచబోమని తగ్గిస్తామని ఎన్నికల ప్రణాళికలో హామీ ఇవ్వడం జరిగిందని ప్రతిపక్షంలో ఉండగా మంత్రి లోకేష్ మాట ఇచ్చి నమ్మకద్రోహం చేశారని ప్రజా వేదిక నాయకులు స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలను దోచుకోవడానికి ప్రభుత్వాలు కోరుకుంటున్నాయని ఆదాని కంపెనీ రాష్ట్రంలోని రెండు కోట్ల మంది వినియోగదారులకు పాత మీటర్లను తొలగించి వాటి స్థానంలో కొత్త స్మార్ట్ మీటర్లను బిగించడం జరుగుతుందని ఇది మీటర్ మార్పు మాత్రమే కాదు విధానం మార్పు విద్యుత్తు పంపిణీ ప్రైవేటీకరణకు కార్పొరేటర్లకు కట్టబెట్టడానికి చేస్తున్న కుట్రలో ఇది ఒక అడుగు సెల్ ఫోన్ తరహాలో ఇక ముందుగానే డబ్బు చెల్లించి కరెంట్ కూడా ఛార్జ్ చేసుకోవాలి ఈ పద్ధతి వలన బడా కంపెనీలు దేశంలో 23 లక్షల కోట్ల అడ్వాన్స్ రూపంలో జనం నుండి గుంజుతున్నాయి ఈ మీటర్ ఖర్చు సింగిల్ ఫేస్ కు 9000 త్రీఫేస్ కి 17000 93 నెలలో వాయిదాల పద్ధతిలో జనం నుండే వసూలు చేస్తారని ఈ విధానాలు కరెక్ట్ కాదని అన్నారు కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం కేంద్ర విద్యుత్తు చట్టాన్ని సవరణలు చేస్తుందని ఇంకా ఆమోదం కాకముందే అమలు ప్రారంభించిందని దేశమంతా స్మార్ట్ మీటర్లు పెట్టాలని మోడీ ఆదేశాలకు లొంగి గత వైసిపి ప్రభుత్వం ఆదాని కంపెనీ నుండి సఖి సంస్థ ద్వారా 25 సంవత్సరాల పాటు ఏడు వేల మెగావాట్ల సోలార్ విద్యుత్ కొనుగోలు ఒప్పందం చేస్తుందని గత ప్రభుత్వానికి పెద్దలకు ఒకటే పాయింట్ 750 కోట్లు లంచాలు ఇచ్చి ఒప్పందం చేసుకున్నారని అమెరికా కోర్టులో సాక్షాదారాలతో కేసు నమోదు అయిందని అన్నారు ఈ ఒప్పందం వల్ల 25 సంవత్సరాలు కాలంలో ఒకటి కామ 20 లక్షల కోట్ల భారం జనం పై పడుతుందని స్వయంగా చంద్రబాబు శ్వేత పత్రం ప్రకటించారని అన్నారు కానీ మాట మార్చి నేడు ఒప్పందాన్ని కొనసాగిస్తున్నారని కనీస విచారణ




కూడా చేయడం లేదని అవినీతిపై పోరాటం అంటూ రోజు ప్రకటనలు చేస్తూ గత ప్రభుత్వ అవినీతి నేటి పాలకులు కాపాడుతున్నారు జగన్ బినామీ సంస్థగా చెప్పిన షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్ నుండి టిడిపి ఎన్నికల బాండ్ల రూపంలో 30 కోట్లు తీసుకుందని ఆదానితో చేసుకున్న 49 పైసల ఒప్పందం తప్పని చెప్పిన కూటమి నేడు వివిధ సంస్థలతో ఈనుటికి నాలుగు రూపాయల 60 పైసలు చొప్పున 25 సంవత్సరాల పాటు సాగించే ఒప్పందాన్ని చేస్తుందని అన్నారు అట్టగోలుగా అక్రమంగా అవినీతి కార్పొరేట్ ఒప్పందాల వలన చార్జీలు భారం పెరుగుతుందని ఒకవైపున బడా కంపెనీలో పాలకులు ఉన్నతాధికారులు కుమ్మక్కయి వివిధ రూపాలలో విద్యుత్తు బారాలు పెంచుతున్నారని విద్యుత్తు సంస్కరణ పేరుతో చౌకన్య నాణ్యమైన నిరంతరమైన విద్యుత్ అని నమ్మించి దగా చేశారు బడా కంపెనీలకు అనుకూలంగా చేసిన ఈ సంస్కరణలే వారాలకు మూల కారణం ఈ విధానాలు మారాలని ప్రజలపై పెంచిన సర్చార్జీలు తగ్గించాలని ఆదోని స్మార్ట్ మీటర్లు ఆపాలని పెట్టిన మీటర్లని తొలగించి ట్రూ ఆఫ్ ఇంధన సర్దుబాటు చార్జీల విధానాన్ని పూర్తిగా తొలగించాలని అదనపు భారాలు తగ్గించి ఇప్పటివరకు వసూలు చేసిన సర్దుబాటు చార్జీలను ప్రజలకు తిరిగి చెల్లించాలని పార్టీలకు అతీతంగా ప్రజలందరూ ఐక్యంగా ఈ స్మార్ట్ మీటర్ల కు వ్యతిరేకంగా ఉద్యమించాలని అన్నారు స్పాట్ మీటర్లు ఎక్కడ పెడుతున్న వీధి వీధినా పేట పెట్టనా గ్రామ గ్రామాల ప్రజలందరూ కలిసి అడ్డుకోవాలని పిలుపునిచ్చారు ఆగస్టు 5వ తేదీన రాష్ట్రవ్యాప్త గా విద్యుత్ సబ్ స్టేషన్ల ముందు తలపెట్టిన ధర్నాలను జయప్రదం ప్రజానీకానికి పిలుపునివ్వడం జరిగింది చేయాల

ఈ కార్యక్రమంలో ఈబిచెర్ల భూషణం కారం.ధారయ్య తగరం. బాబురావు. తెల్లం దుర్గారావు. సిరిబత్తుల. సీతారామయ్య. కటం నాగేశ్వరరావు.వీరంకి దుర్గారావు, చిట్టి బొమ్మ కొండలరావు, కారం నాగ దుర్గ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



# జనసేన నుండి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లోకి చేరికలు

అక్షర విజేత గణపవరం

గణపవరం గ్రామం లో జనసేన కు చెందిన 20 కుటుంబాలు మంగళవారం మాజీ మంత్రి విడదల రజిని సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లో చేరారు. గణపవరం గ్రామానికి చెందిన పసుపులేటి సాయి, కామిరెడ్డి గోపీనాథ్, ఆవుల ఫణీంద్ర, నరేంద్ర, షేక్ రషీద్, శివ, ఆవుల దేవ, శ్రీనివాసరావు, కరిముల్లా, షేక్ హబీబుల్లా, ముజీబ్, షేక్ జాన్ సైదా , షేక్ అమీర్ తో పాటు మరికొందరు జనసేనను వీడారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి విడదల రజిని సాదరంగా వారిని పార్టీ లోకి ఆహ్వానించి కండువాలు కప్పారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ కెల్లంపల్లి సుందరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి వలేటి వెంకటేశ్వర రావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కాట్రు రమేష్, కౌన్సిలర్లు తులం సుధాకర్, షేక్ ఆదంవలి, పిల్లి సాగర్ బాబు, నాలుగోవార్డు ఇన్చార్జి కాటా వెంకటేశ్వర్లు, మాజీ లిఫ్ట్ ఇరిగేషన్ ఛైర్మన్ బొప్పూడి రామారావు ,ఆముదాలపల్లి అంజి మరియు పలువురు వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాబు షూరిటీ – మోసం గ్యారంటీ





అక్షర విజేత గణపవరం

కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ..రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమంలో భాగంగా మంగళవారం చిలకలూరిపేట నియోజకవర్గం గణపవరం గ్రామం లో పర్యటించిన మాజీ మంత్రి వర్యులు శ్రీమతి విడదల రజిని గారు కూటమి ప్రభుత్వం వచ్చాక చంద్రబాబు గారు చేసిన మోసాలను ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైల్డ్ లైఫ్ యానిమల్ వర్క్ షాప్ లో పాల్గొన్న నర్సరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు చదలవాడ అరవింద బాబు మరియు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు

అక్షర విజేత నరసరావుపేట

పల్నాడు జిల్లా నరసరావుపేట కలెక్టర్ ఆఫీస్ నందు వైల్డ్ లైఫ్ యానిమల్ వర్క్ షాప్ లో పాల్గొన్న నర్సరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు మరియు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు అధికారులు...




# బి.వి.ఆర్ కళా కేంద్రాన్ని కాపాడుకుందాం

## అఖిలపక్ష సమావేశం నిర్ణయం

అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: జిల్లాలోనే సాంస్కృతిక కళ వేదికగా పేరుగాంచిన తాడేపల్లిగూడెం బి.వి.ఆర్ కళా కేంద్రాన్ని ఎ టువంటి పరిస్థితులు ఎదురైనా కాపాడుకుంటామని అఖిలపక్ష నాయకులు స్పష్టం చేశారు. స్థానిక కళా కేంద్రంలో కళా కేంద్రం పరిరక్షణకు అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. కళా కేంద్రం వ్యవస్థాపకులు బుద్దాల వెంకట రామారావు మాట్లాడుతూ, 65 ఏళ్ల చరిత్ర గల ఆఫీసర్స్ క్లబ్ 15/1961గా రిజిస్టర్ చేయబడి ఆనాటి జిల్లా కలెక్టర్ స్థలం మంజూరు చేయగా అప్పటి లో ఉన్నటువంటి తాసిల్దార్ సత్యనారాయణ రాజు, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్, స్టేట్ బ్యాంక్, ఆంధ్ర బ్యాంక్, మేనేజర్లు కార్యవర్గ సభ్యులుగా, వ్యాపారవేత్తలు, ప్రముఖులు, వైట్ చాంబర్ షిప్ సభ్యులుగా 500 ఒక్క రూపాయి చందా ఇస్తే 1961లో ఆ భవనాన్ని నిర్మించామని చెప్పారు. అప్పటినుంచి కూడా సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ, క్రీడలు సాంస్కృతిక, నృత్యం, సంగీతం, సాహిత్య రంగంలోని కళాకారులను సత్కరించి సాంస్కృతిక వైభవానికి కృషి చేశామన్నారు., వైద్య, ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేయడం పేద విద్యార్థులకు ఉపకార వేతనాలను అందజేశామని, ఆర్థికంగా ఆరోగ్యంగా తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్న పేద కళాకారులను గుర్తించి వారికి ప్రతి నెల 30 వేల నుండి లక్ష రూపాయలు వరకు అందజేశామన్నారు

ప్రమాదవశాత్తు మరణించిన వారి కుటుంబాలకు గాని అంగవైకల్యం సంభవించిన వారికి గాని ప్రతి నెల తాడేపల్లిగూడెం దాతల సహకారంతో ఆర్థిక సహాయ సహకారాలు అందజేస్తున్నామన్నారు. జాతీయస్థాయి నాటికలు, ఉత్సవాలు, గత 32 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నామన్నారు. ఆ సందర్భంలోనే జాతీయస్థాయి పోటీలకు అనుగుణంగా ఆఫీసర్స్ క్లబ్ ప్రాంగణంలో బి.వి.ఆర్ కళాకేంద్రం నాలుగు లక్షల 25 వేల సొంత ఖర్చులతో నిర్మించామన్నారు. ఇంత ప్రతిష్టాత్మకంగా జాతీయస్థాయి కేంద్ర ప్రభుత్వం నిధులు అర్హత కలిగిన బివిఆర్ కళా కేంద్రం ప్రభుత్వ నిధులు మంజూరు చేయడం, రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా బి.వి.ఆర్ కళా కేంద్రాన్ని సత్కరించారని తిరుపతి ప్రపంచ కళా సభల్లో కూడా బిఆర్ కళాకేంద్రం పాల్గొనడం అత్యంత ఆనందదాయకం విషయం అన్నారు. బి.వి.ఆర్ కళా కేంద్రం సరిహద్దులో ఉన్న కోర్టు ని పార్కింగ్ నిమిత్తం, కళా కేంద్రం వెనుక ఉన్న సబ్ జైలు అర ఎకరం స్థలాన్ని పరిశీలించమని ఆర్డిఓ కి కమిషనర్ కి, సభ్యులుగా ఉండి పరిశీలించమని కలెక్టర్ ఆదేశించారన్నారు. సంస్థని తీసుకోమని ఎక్కడ చెప్పలేదు అన్నారు. 19 ఏళ్లుగా బకాయి ఉన్న పన్నును ఒకేసారి పురపాలక చెల్లించమన్నారు. ఆరు దశాబ్దాలుగా ఉన్న కళా కేంద్రాన్ని ఖాళీ చేయించాలంటే పత్యమ్నాయం చూపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ పశ్చిమగోదావరి జిల్లా ఇంచార్జ్ మార్నీడి బాబ్జి మాట్లాడుతూ కళాకారుల బాసటగా నిలిచిన బివిఆర్ కళాకేంద్రం ను పరిరక్షించాలని కమిషనర్ ను హెచ్చరించారు. సిపిఎం జిల్లా నాయకులు చింతకాయల బాబురావు మాట్లాడుతూ ఈ సంస్థలో కొన్ని వేల కళా ప్రదర్శనలు నిర్వహించి మంచి మన్ననలు పొందిన బివిఆర్ కళా కేంద్రాన్ని నిర్వీర్యం చేయడం తగదన్నారు.కళా కేంద్రం పరిరక్షణకు అఖిలపక్ష, పార్టీ నాయకులు మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమం లో బి వి ఆర్ కళా కేంద్రం అధ్యక్షులు, ఆఫీసర్స్ క్లబ్ కార్యదర్శి బుద్దాల వెంకటరామారావు, బి వి ఆర్ కళా కేంద్రం కార్యదర్శి ఎన్ వి రమణారావు, సి పి ఏం చింతకాయల బాబురావు, కాంగ్రెస్ మార్నీడి బాబ్జి,సి పి ఐ మండల నాగేశ్వరరావు,

త్యాగరాయ గాన సభ బాపయ్య శర్మ, అన్నమయ్య పద సుధ దాసరి కాశీ విశ్వనాథం, ఆత్మ బంధువుల సేవా సంఘం కార్యదర్శి కిరణ్,ఘంటసాల గానసభ ఖాసీమ్, సాయి చిరు,బ్యాంకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ ఎస్ ప్రసాద్, రంగస్థల కళాకారుల సంఘం కార్యదర్శి చింతకాయల వంశీ కృష్ణ, మసా బాబు రావు, ప్రముఖ హారికదా కళాకారిణి శారద, రంగస్థల నటి నాగమణి, ఏ పి యూ డబ్ల్యూ జె రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యడ్లపల్లి మురళి కృష్ణ, జయహో పత్రిక సంపాదకులు పైలు శ్రీనివాసరావు,శరత్ ఆర్కెస్ట్రా శరత్,మేఘమాల కామేష్, బాలు కళా మిత్ర మండలి కార్యదర్శి శేషా రెడ్డి, పావని, మేనా నానాజీ, బుర్రకథా, హరికదా కళా కారులు పాల్గొన్నారు.





# నేరాల నియంత్రణే ధ్యేయంగా పల్నాడు జిల్లాలో కార్డెన్ - సెర్చ్ ఆపరేషన్లు: ఎస్పీ శ్రీనివాసరావు

అక్షర విజేత పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణే లక్ష్యంగా కార్డెన్ %డ% సెర్చ్ ఆపరేషన్లు విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఐపీఎస్ తెలిపారు. సంఘ వ్యతిరేక శక్తులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిని, సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేసే వారిని గుర్తించి, ప్రజలకు "మేమున్నాము" అనే భరోసా కల్పిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.నరసరావుపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చీకటి కాలనీలో మరియు నకరికల్లు పోలీస్ స్టేషన్ పరిధిలోని కుంకలగుంట గ్రామాలలో ఎస్పీ ఆదేశాల మేరకు ప్రత్యేక కార్డెన్ %డ% సెర్చ్ కార్యక్రమాలు చేపట్టారు. ఈ ఆపరేషన్లలో రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్స్, పాత కేసుల్లోని నిందితులపై ప్రత్యేక నిఘా ఉంచి, వారి ఇళ్లు మరియు పరిసర ప్రాంతాలలో విస్తృత తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీలలో చీకటి కాలనీలో సరైన పత్రాలు లేని 25 ద్విచక్ర వాహనాలు, 2 కత్తులు స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా, కుంకలగుంటలో సరైన పత్రాలు లేని 36 ద్విచక్ర వాహనాలు, 10 కత్తులు, 2 గొడ్డళ్లు, మరియు 1 గడ్డపార స్వాధీనం చేసుకున్నారు.కార్డెన్ %డ% సెర్చ్ ఆపరేషన్లలో భాగంగా పోలీసులు ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించి, గ్రామస్తులతో సమావేశాలు ఏర్పాటు చేసి వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. నాటుసారా, గుట్కా నియంత్రణ కోసం అనుమానితులు, పాత కేసుల్లోని నిందితుల ఇళ్లల్లో,









పశువుల పాకలు, గడ్డివాములు, దుకాణాలు, బడ్డీ కొట్లలో క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. అక్రమ మద్యం జోలికి వెళితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు. పాత కేసుల్లోని నిందితులతో సమావేశమై, పాత పంథా మానుకుని సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు.చీకటి కాలనీలో జరిగిన ఈ కార్యక్రమంలో నరసరావుపేట రూరల్ పోలీస్ స్టేషన్ సీఐ పసుపులేటి రామకృష్ణ, రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సై కిషోర్ , చిలకలూరిపేట టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్సై రహమతుల్లా , ట్రాఫిక్ ఎస్సై వేణు , నాదెండ్ల ఎస్సై , యడ్లపాడు ఎస్సై మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.కుంకలగుంటలో జరిగిన కార్యక్రమంలో సత్తెనపల్లి డీఎస్పీ ఎం.హనుమంతరావు , సత్తెనపల్లి రూరల్ సీఐ కిరణ్ , సత్తెనపల్లి టౌన్ సీఐ నాగమల్లేశ్వర రావు , అమరావతి సీఐ అచ్చయ్య , పెదకూరపాడు సీఐ సురేష్ , నకరికల్లు ఎస్సై సిహెచ్. సురేష్ , సత్తెనపల్లి రూరల్ ఎస్సై , రాజుపాలెం ఎస్సై మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# ముస్సిపల్ ప్రాథమిక పాఠశాల పోలిరెడ్డి పాలెం నందు విద్యార్థులను చేర్పించండి....

అక్షర విజేత చిలకలూరిపేట

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ ఆదేశాల మేరకు ఎన్రోల్మెంట్ డ్రైవ్ లో భాగంగా చిలకలూరిపేట పట్టణంలోని 34 వార్డు పోలిరెడ్డి పాలెం ఆవాస ప్రాంతమైన పెద కోంద్రుపాడు నందు రహదారి పక్కన ఇళ్లలో ఉన్న విద్యార్థులతో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది ప్రభుత్వ పాఠశాలలు అందించే సౌకర్యాలు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం జరిగింది ప్రతి విద్యార్థికి తల్లికి వందనం కింద 15వేల రూపాయలు ఆర్థిక సహాయం ఉచితంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ షూస్ బెల్ట్ సాక్స్ బ్యాగ్ ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది. నాణ్యమైన ఇంగ్లీష్ మీడియం లో విద్యాబోధన చేయడం జరుగుతుంది. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను బట్టి స్మార్ట్ టీవీల ద్వారా డిజిటల్ పాఠ్యాంశాలను బోధించడం జరుగుతుంది.సుశిక్షితులయిన, అత్యున్నత శిక్షణ పొందిన ఉపాధ్యాయులచే విద్యాబోధన జరపడం జరుగుతుంది. విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ద్వారా ఐదు రోజులు కోడిగుడ్డు మూడు రోజులు చిక్కి మూడు రోజులు రాగి జావా ప్రతిరోజు ప్రత్యేక మెనుతో అత్యంత పోషక విలువలు కలిగిన భోజనం అందించడం జరుగుతుంది. ఈ విద్యా సంవత్సరం నుంచి ట్రావెలింగ్ అలవెన్స్ కూడా ఇవ్వడం జరుగుతుంది కావున విద్యార్థుల విద్యార్థులను పాఠశాలలో చేర్పించాలని కోరడం జరిగింది ప్రభుత్వ పాఠశాలను పరిరక్షించుకోవడంలో భాగంగా తల్లిదండ్రులు సామాజిక వేత్తలు సహకరించాలని కోరడం జరిగింది మున్సిపల్ ప్రాథమిక పాఠశాల పోలిరెడ్డి పాలెం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి జె హైమావతి, ఉపాధ్యాయులు పోటు శ్రీనివాసరావు, పేరెంట్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# చెత్త డబ్బుల్లో ఎవరెవరి వాటా ఎంతో నిగ్గు తేల్చాలి

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి అలీ అక్బర్ డిమాండ్

(కడప జిల్లా

కడప మునిసిపల్ కమిషనర్ బంగ్లాలో పేకాట అంశం తెర మీదికి వచ్చిన ఒక రోజుకే కూటమి ప్రభుత్వం రద్దు చేశామని చెప్పిన చెత్త పన్నును కడప కార్పొరేషన్ సిబ్బంది కడప వ్యాపార సముదాయాల నుండి మునిసిపల్ కార్పొరేషన్ పేరిట కార్పొరేషన్ పరిధిలో రికార్డు లేని రసీదు బుక్కలను ముద్రించి నెలకు దాదాపు 50 లక్షల నుంచి 55 లక్షల రూపాయలకు పైబడి వసూళ్లకు తెరలేపిన వైనం పై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి అలీ అక్బర్ ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ జిల్లా కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ కడప కమిషనర్ మనోజ్ రెడ్డి కి తెలియకుండానే ఇలాంటి అక్రమాలు జరిగి ఉంటాయాని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. ఇలాంటి అక్రమ చెత్త వసూళ్లు చేసిన వారిని, ఇందుకు సహకరించిన వారందరిని సస్పెండ్ చేసి విజిలెన్స్ ఎంక్వైరీ వేసి నిజాలను నిగ్గు తెల్చాలని, అక్రమంగా చెత్త పన్ను ను వసూలు చేసిన వారి వద్ద రికవరీ చేసి బాధితులకు ఆ సొమ్మును వెనక్కి ఇచ్చేయాలని డిమాండ్ చేశారు.కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటి నుంచి14 నెలల నుండి అక్రమంగా చెత్త పన్ను వసూలు చేస్తుంటే కమిషనర్ గా మీరేమిచేస్తున్నారని ప్రశ్నించారు. లక్షల రూపాయలు ప్రజల సొమ్ముతో మీరు జీతాలు రూపంలో తీసుకుంటూ ప్రజలకు అన్యాయం చేయడం చాలా దారుణం అంటూ అలీ అక్బర్ నీలాదీశారు.ఈ విషయంలో నిజాలను నిగ్గు తేల్చకుండా అలసత్వం ప్రదర్శిస్తే ప్రత్యక్ష పోరాటాలకు కడప ప్రజలు తో దిగుతాం అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# హామీల అమలుతో ప్రజల్లో ఆనందోత్సాహాలు

## -ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి

అక్షర విజేత,ప్యాపిలి:

సూపర్ సిక్స్ హామీల అమలుతో ఆనందోత్సాహాల్లో ప్రజలు ఉన్నారని డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్యప్రకాష్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని గోపాలనగరం, ఊటకొండ గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని పండుగ లా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే కోట్ల స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల కరపత్రాలను ప్రజలకు అందించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ అర్హతే ప్రమాణికంగా సంక్షేమ పథకాలను సీఎం చంద్రబాబు నాయుడు ప్రజలకు అందిస్తున్నారని కావున అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందని వారు తమ దృష్టికి తీసుకొని వస్తే పరిష్కరిస్తామని అన్నారు.అనంతరం గ్రామంలోని రాధాకృష్ణారెడ్డి నివాసానికి వెళ్లి నూతన వధవరులైన అనిల్ కుమార్ రెడ్డి, లక్ష్మి మమత లను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో ప్యాపిలి మండల టిడిపి ఇన్చార్జ్ ఎద్దులదొడ్డి ప్రభాకర్ రెడ్డి,మాజీ ఎంపీపీ తొప్పెల శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ యాదవ్,సీమ సుబ్బారెడ్డి, అలేబాద్ పరమేశు,మెట్టుపల్లి సుదర్శన్, బిజెపి నాయకులు కే సి. మద్దిలేటి,బాలు, దాడితోట రామిరెడ్డి, ఆకుల ప్రసాద్, దేవేంద్ర యాదవ్,బండి రామాంజనేయులు, ఫీల్డ్ అసిస్టెంట్ రామాంజనేయులు తదితర టిడిపి, బిజెపి, జనసేన నాయకులు పాల్గొన్నారు

# శ్రీవల్లి దేవసేన న సమేత సుబ్రహ్మణ్యస్వామి ఆలయం అభివృద్ధి కోసం స్థల పరిశీలన చేస్తున్న అధికారులు



అక్షరవిజేత, రామకుప్పం:

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక చొరవతో శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి ఆలయం అభివృద్ధి కొరకు ఇటీవల 3,49 కోట్ల రూపాయల నిధులతో ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమం మరియు అభిషేక మండపం నిర్మాణాల కొరకు మంజూరు చేయడం జరిగినది. ఇందులో భాగంగా బుధవారం రాష్ట్ర దేవాదాయ శాఖ అధికారులు మరియు దేవాదాయ శాఖ డి ఈ జనార్దన్ ఎఇ ఆనంద్ మరియు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ సీతాపతి స్వామి ఈ పనులను ప్రారంభించేందుకు స్థల పరిశీలన కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది మధుసూదన్ మాజీ సర్పంచ్ రామకృష్ణప్ప ఆలయ మేనేజర్ రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు

అక్షర విజేత,ప్యాపిలి:

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 32వ బూత్ లొ బుధవారం కార్యక్రమాన్ని టిడిపి శ్రేణులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.అనంతరం మాజీ నంద్యాల జిల్లా తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లా అనుదీప్ నివాసానికి వెళ్లారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకి గుర్తింపు ఉంటుందని, యువత



రాజకీయాల్లో ఉత్సాహంగా ఉండాలని , పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్త కష్టాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిగణలోకి తీసుకుంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్యాపిలి మండల టిడిపి ఇన్చార్జి ఎద్దులదొడ్డి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ తొప్పేల శ్రీనివాసులు, మైనార్టీ నాయకులు ఖాజా పీర్, మాజీ ఎంపిటిసి రామ్మోహన్ యాదవ్,నడిగడ్డ నాగేంద్ర, గడ్డం అంకిరెడ్డి,వార్డు మెంబెర్ వెంకటేష్, ఎస్కే వలి, మాజీ ఎంపిటిసి చల్లా వీరా, ప్రిన్సిపాల్ మధు కొంగనపల్లి మధు తదితర టిడిపి, బిజెపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# కృష్ణానదికి వరదలు నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండండి

## - మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాదు

ఎన్టీఆర్ జిల్లా, ఇబ్రహీంపట్నం,



కృష్ణానదికి వరదలు వస్తున్న నేపథ్యంలో నదీ పరివాహక ప్రాంతాలలో, లంక గ్రామాల్లో నివసిస్తున్న ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాదు,బుధవారం ఒక ప్రకటనలో కోరారు.పులిచింతల ప్రాజెక్టు నుంచి ప్రకాశం బ్యారేజీకి 65 వేల క్యూసెక్కుల వరద నీరు విడుదల అవుతోంది. ప్రకాశం బ్యారేజీకి వస్తున్న వరదకు అనుగుణంగా నీటిని కిందకు విడుదల చేస్తున్నారు. రాబోయే రోజుల్లో నదీప్రవాహం 3 లక్షల క్యూసెక్కులకు పెరిగే అవకాశం వుంది. బ్యారేజీకి ఎగువ, దిగువ ప్రాంత ప్రజలకు వరద హెచ్చరికలు జారీ చేశారు.ఈ పరిస్థితుల్లో కృష్ణానదిలో ఈతకు వెళ్లడం, చేపలు పట్టడం, నాటు పడవుల్లో ప్రయాణించడం వంటివి చేయవద్దని సూచించారు.ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందిని సిద్ధం చేయాలని అధికారులను ఎమ్మెల్యే కృష్ణ ప్రసాదు ఆదేశించారు. అలానే ఇసుక బస్తాలు, ఇతర రక్షణ చర్యలు చేపట్టేలా స్థానికంగా ఏర్పాట్లు చేయాలన్నారు. అధికారులు, సిబ్బంది 24 గంటలూ అందుబాటులో ఉండాలన్నారు.ఎక్కడ ఎటువంటి సమాచారం వచ్చినా క్షేత్ర స్థాయిలోకి వెళ్ళి పరిస్థితిని బట్టి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఎన్డీఏ కూటమి నాయకులు కూడా ప్రజలను ఎక్కడికక్కడ అప్రమత్తం చేయాలన్నారు. కృష్ణానదికి వరద తీవ్రత నేపథ్యంలో సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని శాసనసభ్యులు కృష్ణ ప్రసాదు,ప్రజలను కోరారు

## ఎమ్మిగనూరు పూలే అంబేడ్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆశ్రమానికి ఆలూరు మండలం కమ్మరచేడు గ్రామానికి చెందిన నూతన వివాహ దంపతులు వంట పాత్రలు అందజేత

కర్నూలు జిలా

ముందుగా నూతన వివాహ దంపతులు ఆశ్రమాన్ని దర్శించి ఆశ్రమంలో పిల్లల బాగోగులు అడిగి తెలుసుకున్నారు ఆశ్రమం నిర్వాహకులు సింగనేటి ప్రతిభ భారతి, నరసన్న తో మాట్లాడి వారికి కావలసిన వాటి గురించి అడిగి తెలుసుకుని హెల్పింగ్ హాండ్స్ యూత్ సొసైటీ అధ్యక్షులు జి.మణికుమార్ అధ్యక్షతన నూతన దంపతులు బి.ఆనంద్ %డ% బి ప్రియాంక పూలే అంబేడ్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆశ్రమానికి వంట పాత్రలు అందజేశారు ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ యూత్ సొసైటీ ట్రెజరరీ %దీ%.మనోహర్,హెల్పింగ్ హాండ్స్ యూత్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ %వీ%.రాజా బాబు, హాలహర్వి యూత్ జి.ప్రమోద్ కుమార్,జి.మనోజ్ కుమార్ లు పాల్గొన్నారు.




# ప్రజా పాలనలోప్రతి ఇంటికి సంక్షేమ పథకం- గ్రంథాలయ చెర్మన్ నర్సయ్య

## ప్రజా ప్రభుత్వంపై ఎమ్మెల్యే అవాకలు మానుకోవాలి నిధులు తెచ్చేది మేమే పథకాలు ఇచ్చేది మేమే మా కృషివల్లే నియోజకవర్గానికి నిధులు

ఆదిలాబాద్ అదిలాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 18 నెలలోనే 10 సంవత్సరాల అభివృద్ధి బోథ్ నియోజకవర్గ వ్యాప్తంగా జరిగిందని, కెసిఆర్ చేసిన ధ్వంసాన్ని పూడ్చగలిగామని బోథ్ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అదిలాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నరసయ్య అన్నారు పది సంవత్సరాలు అభివృద్ధికి దూరంగా ఉంచిన బిఆర్ఎస్ పార్టీ పాలన కంటే 18 నెలల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన బాగుందని నియోజకవర్గ ప్రజలు చెబుతున్నారని, ఎన్నడు లేని విధంగా ప్రజల అవసరాలు తీర్చే విధంగా పొలంబాట, సిసి రోడ్లు, డ్రైనేజీలు, ఆర్ అండ్ బి మరియు పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో బీటీ రోడ్లు, పోడు భూముల,ఆదివాసుల వ్యవసాయ సహకారం కై సోలార్ మోటార్ పంప్ సెట్ లు, ఉచిత బస్సు ప్రయాణం, నూతన రేషన్ కార్డులు, భూభారతి చట్టం, ఎస్సీ ఎస్టీ సభ్యుల ద్వారా నిధులు, అంగన్వాడీ కేంద్రాలు, గ్రామపంచాయతీలకు పక్కాభవనాలు మంజూరు చేస్తుందని, నియోజకవర్గానికి వచ్చే ప్రతి పైసా కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని దేనని కానీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తామే తెచ్చామని డంబికాలు పలుకుతున్నారని, ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని తెలిపారు నియోజకవర్గంలో అన్ని మండలాలను సమానంగా చూడటం లేదని కొన్ని మండలాలపై వివక్ష చూపెడుతున్నారని ఇకపై అన్ని గ్రామాలకు, అన్ని మండలాలకు సమన్యాయం జరిగే విధంగా ప్రభుత్వ పథకాలను అందిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోడ్డు గంగారెడ్డి, బోత్ బ్లాక్ ఆత్మ కమిటీ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు బద్దం పోతారెడ్డి, బజార్హత్నూర్ మండల అధ్యక్షులు జల్కే పాండురంగ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సుద్దుల అరుణ్ రెడ్డి, నేడుగొండ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు హీర సింగ్,షేక్ అబూద్, సద్దాం, గాజుల అశోక్, కిషన్, సీనియర్ నాయకులు శివుడు, యూసుఫ్, తదితరులు పాల్గొన్నారులిప్రజా పాలనలోప్రతి ఇంటికి సంక్షేమ పథకం గ్రంథాలయ చెర్మన్ నర్సయ్యలి